


2లో

## ప్లాస్టిక్ రహిత నగరంగా నిలిపేందుకు అందరూ సహకరించాలి

- ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జులై : 20 ఆదివారం సంపుటి : 29 సంచిక : 166

# సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి






– అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియ పిలుపు

అగ్ని న్యూస్, మార్కాపురం (జూలై 19): శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయటంపై మరింతగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ చెప్పారు.శనివారం మార్కాపురం లోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో జరిగిన డివిజన్ లోని మండల, డివిజన్ స్థాయి అధికారుల ప్రత్యేక సమావేశంలో స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తో కలిసి ఆమె పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల పురోగతిపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. సంబంధిత శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి సమస్యలను జిల్లా అధికారులు పరిష్కరించాలని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఆమె సూచించారు.పథకాల అమలులో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్తే వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు.పి.ఎం.జన్ మన్ పథకంలో భాగంగా 2లో

# రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు పనిచేయాలి



– రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా

అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 19): రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల ను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు.ఈ ఆసుపత్రిలో అభివృద్ధి చేసిన ఐసీయూ, థైరాయిడ్ పరీక్ష పరికరాన్ని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ, 2లో

# నమ్మక ద్రోహానికి నిర్వచనం చంద్రబాబు



– వైకాపా జిల్లా నాయకులు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (జూలై 19): రాష్ట్ర రాజకీయ చరిత్రలో దశాబ్దాల కాలంగా పలువురు నాయకులు బాధ్యతలు చేపట్టారనే కానీ నమ్మక ద్రోహానికి నిర్వచనం గా ముఖ్యమంత్రి చంద్రబాబు నిదర్శనంగా మారారని పలువురు వక్తలు అన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్సిపి పిలుపు మేరకు శనివారం పట్టణంలో నియోజకవర్గ స్థాయిలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ స్థాయిలో జరిగిన కార్యక్రమానికి 5 మండలాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే తాటిపర్తి గృహం నుండి స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినుకొండ రోడ్డు లోని వైష్ణవి గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమానికి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అధికారం చేపట్టిన కేవలం సంవత్సర కాలంలోనే ప్రజల నుండి విమర్శలు ఎదుర్కొంటున్న ఏకైక పార్టీ కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీ ఇచ్చిన చంద్రబాబు ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయకుండా మోసానికి చిరునామాగా చరిత్ర లో నిలిచారని విమర్శించారు.కేవలం అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వ నాయకులు ప్రస్తుతం ఏ ఒక్కరు ప్రజలకు అందుబాటులో లేరన్నారు. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి అడ్డగోలుగా హామీలు ఇచ్చిన విషయాన్ని రాష్ట్ర ప్రజలు మరువరన్నారు. కేవలం అధికార దాహంతోనే అడ్డగోలుగా హామీలు ఇవ్వడం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు మాత్రమే దక్కిందన్నారు. ఎన్నికల సమయంలో ఆయన సూపర్ సిక్స్ పేరిట ప్రజలను మోసగించారన్నారు.పెన్షన్ మంజూరు చేస్తున్నామంటూ అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం లక్షలాదిమంది పెన్షన్లను తొలగించిన ఘనత కూటమికి మాత్రమే దక్కిందన్నారు. నిరుద్యోగ భృతిని ఇస్తామని అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఆ ఊసే మరిచిందన్నారు. ప్రతి మహిళకు 1500 ఇస్తామన్న సూపర్ సిక్స్ హామీ ఎక్కడ అంటూ ప్రశ్నించారు. ప్రతి మహిళకు సంవత్సరానికి మూడు ఉచితంగా సిలిండర్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని మరి అవి ఎక్కడ 8లో

## ప్లాస్టిక్ రహిత నగరంగా నిలిపేందుకు అందరూ సహకరించాలి

**మొదటి పేజి తరువాయి ...**

అగ్ని న్యూస్,ఒంగోలు (జులై 19): కూటమి ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఒంగోలు నగరంలోని మున్సిపల్ కార్యాలయం నుండి ట్రంక్ రోడ్డు మీదగా అద్దంకి బస్ స్టాండ్ వరకు అవగాహన ర్యాలీలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావులు పాల్గొన్నారు. ర్యాలీ మధ్య మధ్యలో ప్రతి షాప్ ని సందర్శిస్తూ షాప్ యజమానులకు ప్లాస్టిక్ వాడడం వలన వచ్చే అనర్థాలు గురించి వివరిస్తూ ప్రతి షాప్ యజమాని ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు అమ్మకూడదని, నగరపాల సంస్థను ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా నిలిపేందుకు ప్రజలు అందరూ, షాప్ యజమానులు సహకరించవలసిందిగా జనార్దన్ తెలియజేసారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలకు బదులు బయోడిగ్రేడబుల్ వస్తువుల్ని ఎలా వాడాలో నగరపాలక సంస్థ ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

**మొదటి పేజి తరువాయి ...**

గిరిజన ఆవాస గ్రామాలలో అర్హులకు ఇల్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.ఇళ్ల నిర్మాణాల విషయంలో స్థానిక అటవీ అధికారుల తరఫు నుంచి ఏమైనా జాప్యం జరిగితే డీఎఫ్ఓ దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లలో దోమల మందు స్ప్రే చేయించాలన్నారు. సీజనల్ వ్యాధుల వలన ప్రజలు ఎవరైనా చనిపోతే సంబంధిత వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. కాగా, ఈ దిశగా తీసుకుంటున్న చర్యలను డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు ఆమెకు వివరించారు. బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండేలా ఎం.ఈ.ఓ.లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. బంగారు బాల్యం అమలు, పిల్లలకు పాఠశాలల్లో ఏమైనా ఇబ్బందికలిగితే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేలా 1098 నెంబర్ పై అవగాహన కల్పించడం, రెగ్యులరుగా పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయటం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవోలు, ఎంఈఓలు రెగ్యులరుగా పాఠశాలలను సందర్శించాలని ఆమె చెప్పారు. మార్కాపురం డివిజన్లో 4377 మంది వల్నరబుల్ పిల్లలు ఉన్నారని, వీరి అభివృద్ధి కోసం మార్గదర్శకులను గుర్తించి అనుసంధానం చేయాలని అన్నారు. 'తల్లికి వందనం' డబ్బులు జమ కావటంలో ఈ-కేవైసీ సమస్యలు ఉంటే వాటిని త్వరగా పరిష్కరించి లబ్ధిదారులకు ఆర్థిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆధార్ కార్డు లేని చిన్నారులకు అందుకు గల కారణాలను గుర్తించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన వారికి డొమిసిల్ సర్టిఫికెట్లను తహసీల్దారులు త్వరగా ఇవ్వాలని ఆమె చెప్పారు. అలాంటి కేసులను తహసిల్దారులే స్వతహాగా గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పీ - 4 పథకంలో మార్గదర్శకులను త్వరగా గుర్తించాలని, ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ అనుబంధ పనులను చేపట్టడంలోమరింత పురోగతి సాధించాలని, గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఇతర డివిజన్ల తో పోలిస్తే మార్కాపురంలో పురోగతి కొంత నెమ్మదిగా ఉందని, దీనిని వేగవంతం చేయడానికిప్రజా ప్రతినిధుల సహకారంతో సంబంధిత శాఖలు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, మార్కాపురం,గిద్దలూరు అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్లు జి.సందీప్ కృపాకర్, నిషా కుమారి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు పనిచేయాలి

**మొదటి పేజి తరువాయి ...**

స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి లతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వైద్యులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి అవసరమైన సదుపాయాలను కల్పించడం పై ప్రత్యేక సాధించామన్నారు.ఇందులో భాగంగా మూలన పడిన ఐసీయూని పునః ప్రారంభించామనిచెప్పారు. వైద్య సేవల అవసరాన్ని గుర్తించి అందుకు తగినట్లుగా డిప్యూటేషన్ పైన వైద్యులను నియమించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలోని రెండోఆపరేషన్ థియేటరుకు వారం రోజుల్లోగా ఇన్వర్టర్ ఏర్పాటు చేసేలా, అదే విధంగా మొదటి థియేటర్ కు బ్యాకప్ సామర్థ్యం పెంచేలా స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటారని మంత్రి చెప్పారు. ఆక్సిజన్ ప్లాంటు, జనరేటర్ లు కూడా మంచిగా పని చేసేలా రిపేర్లు చేయిస్తామన్నారు. విద్యుత్ వైరింగ్ సమస్యల పైనా వైద్యులతో చర్చించామని, దీనిని సరి చేసేందుకు ఇప్పటికే అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపినట్లు వైద్యులు చెప్పారని మంత్రి తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో తాను పరిశీలిస్తానన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ఐసీయు ద్వారా మంచి సేవలు అందించి ఉత్తమ ఐసీయు విభాగంగా గుర్తింపు పొందేలా పనిచేయాలని వైద్యులకు ఆయన దిశ నిర్దేశం చేశారు. ఒంగోలు వెళ్లే మార్గంలో పట్టణంలోని చెరువు కట్ట రోడ్డు ను కూడా మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి వెంట సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, మున్సిపల్ కమిషనర్ నారాయణ, తహసిల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు ఉన్నారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రజల అభివృద్ధి కోసం మరో ముందడుగు



– మెప్మా ఉద్యోగులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు (జులై 19): గిద్దలూరు పట్టణంలో మున్సిపల్ పరిపాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా మున్సిపల్ పరిపాలన, పట్టణ పేదల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ట్యాబుల పంపిణీ కార్యక్రమం శనివారం గిద్దలూరు మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా, మెప్మా పీడీ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ ప్రమేయాలలో భాగంగా మున్సిపల్ పరిపాలనలో పారదర్శకత, వేగం, సమర్థత పెంపొందించడానికి మెప్మా ఉద్యోగులకు ట్యాబుల పంపిణీ చేయడం ఎంతో హర్షణీయమైన విషయం అన్నారు. ఈ ట్యాబుల ద్వారా పేద ప్రజలకు అందించాల్సిన సేవలు మరింత సమర్థవంతంగా, వేగంగా అందించబడతాయి. ఫీల్డ్ లెవెల్ మిషన్ ఫంక్షనరీస్ ద్వారా లైవ్ డేటా ఎంట్రీ, సేవల పరిపాలన, హక్కుల సదుపాయాలపై పర్యవేక్షణ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. మెప్మా పీడీ మాట్లాడుతూ ఈ ట్యాబుల వినియోగం ద్వారా మెప్మా కార్యకలాపాల్లో వేగం పెరిగి, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం సులభ మవుతుందన్నారు. మహిళా సంఘాల మద్దతుతో పట్టణ పేదల బలోపేతానికి ఈ పథకం కీలకంగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఫీల్డ్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామలకు ఘన సన్మానం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై19): పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ సమావేశంలో పాల్గొన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామలను శనివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండలం కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, కొప్పుర్తి ఓబుల్ రెడ్డి ,సత్తి రెడ్డి, యర్రగొండపాలెం ఎంపీపీ కిరణ్ గౌడ్ అందరు కలసి ఆరె శ్యామలను మర్యాద పూర్వముగా సన్మానించడం జరిగింది.

## ప్లాస్టిక్ నిషేధంతోనే స్వచ్ఛత సాధ్యం



అగ్నిన్యూస్,త్రిపురాంతకం,(జూలై19): మండల కేంద్రంలో శనివారం మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదామంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు..వ్యాపార వర్తకుల వద్దకు వెళ్లి ప్రజలకు ప్లాస్టిక్ కవర్లు ఇవ్వకుండా క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు వాడుకోవాలని ప్రజలను కోరుతూ వాటిని వినియోగించే విధంగా అవగాహన కల్పించి సహకరించాలని అన్నారు. ఎంపీడీవో రాజకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధంతోనే స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వెంకటేశ్వర్లు,మండల విద్యాశాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ మురళి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలి

అగ్నిన్యూస్,ఒంగోలు(జులై19): ప్రభుత్వ ఉత్తర్వులు,జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సంతనూతలపాడు లోని మద్దులూరు రోడ్డు నందు ప్లాస్టిక్ రహిత ప్రపంచం అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగినది. దీనిలో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఒంగోలు రూరల్ సర్కిల్, ఎన్ శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో సంతనూతలపాడు ఎస్సై వి అజయ్ బాబు, తన సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అందరూ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని, 120 మైక్రాన్ ల కంటే తక్కువ ఉండే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆపి రీయుజబుల్ ప్లాస్టిక్ ని వాడాలని పేర్కొన్నారు. అందుకుగాను ప్రజలలో అవగాహన కల్పించేందుకు రోడ్లపై ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, ప్రజలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ పదార్థాలను వస్తువులను వినియోగించము అని ప్రజల చేత పోలీసు సిబ్బంది చేత ఒంగోలు రూరల్ సీఐ ఎం శ్రీకాంత్ బాబు ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సిఐ ఎన్ శ్రీకాంత్ బాబుతో పాటు, ఎస్సై అజయ్ బాబు, ఒంగోలు రూరల్ సర్కిల్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# క్లోజ్ ది షాప్..!! ఈ షాపు ను సీజ్ చేయండి



– జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ

అగ్ని న్యూస్,మార్కాపురం (జూలై 19) : పట్టణంలో శనివారం పర్యటించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆకస్మికంగా బస్టాండును తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉన్న మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. బస్టాండ్ నుంచి ఎన్ని సర్వీసులు నడుపుతున్నారో అధికారులను అడిగి ఆరా తీశారు. ఈ క్రమంలో బస్టాండులోని ఒక షాపులో స్థానికంగా తయారైన తాగునీటి బాటిళ్లను అధిక రేటుకు విక్రయిస్తుండడాన్ని గుర్తించారు. ఎలాంటి ఎం.ఆర్.పీ. లేకుండా ఇష్టానుసారంగా విక్రయిస్తున్న స్థానికంగా తయారైన తినుబండారాల ప్యాకెట్లను కూడా ఆమె గమనించారు. షాపులో ధరల పట్టీ కూడా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తాను ఈ షాపును తనిఖీ చేసి లోపాలను సరి చేసుకోవాలని నోటీసు ఇచ్చినట్లు స్థానిక తహసిల్దార్ చిరంజీవి ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై ఆమె స్పందిస్తూ షాపును క్లోజ్ చేయించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ధరల పట్టీ లేకపోయినా, నాణ్యత ప్రమాణాలు పాటించకపోయినా, కాంట్రాక్టు / అనుమతి లేకుండా షాపులు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకోవాలని వారికి దిశానిర్దేశం చేశారు. ప్రయాణికులకు సదుపాయాలు, సేవల విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని కూడా వారికి చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ,డిఎం నరసింహులు,ఇతర అధికారులు ఉన్నారు.

# నియోజకవర్గంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు లేరా...???!!

## పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బేకరీ షాపులని తనిఖీ చేసిన దాఖలాలే లేవు







అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై19):
గిద్దలూరులో బేకరీ షాప్ యజమానులు సందర్భాన్ని బట్టి వీరి చేతివాటం చూపిస్తున్నారు. వీరి తరహా ఏ విధంగా ఉందంటే ఒక బేకరీ షాపు నిర్వహించడానికి లేబర్ లైసెన్స్ లేదా ట్రేడ్ లైసెన్స్ ఉంటే చాలు అన్న విధంగా ఉంది. ఫుడ్ సేఫ్టీ అధికారులతో ఏం పనుంది అసలు ఉన్నారో లేదో వచ్చినప్పుడు ముడుపులు చెల్లించుకుంటే చాలు అన్న తరహాలో వీరి బాగోతం నడుస్తుంది.ముందు ఒక బేకరీ షాప్ ని ఓపెన్ చేస్తారు.దాని తర్వాత ఆదాయాన్ని బట్టి ఏరియాకి ఒకటి ఏర్పాటు చేస్తున్నారు. వీరు ఎంత నాసిరకంగా పదార్థాలు తయారు చేస్తే తప్ప ఒకటికి నాలుగు బేకరీ షాపులు తయారవుతున్నాయి. వీరికి ఎంత ఆదాయం ఉంటే తప్ప గిద్దలూరు పట్టణంలో ఒకటి నాలుగు షాపులు నిర్వహిస్తున్నారు.నియోజక వర్గంలో సరైన ఫుడ్ సేఫ్టీ అధికారులు లేకపోవడం వల్ల వీరు మరింత రెచ్చిపోతున్నారు. ఆకర్షణీయమైన పదార్థాల కోసం, సులభమైన ఆదాయ మార్గం కోసం ఎన్నో అడ్డదారులు తొక్కుతున్నారు.మందు, జూదం పలు అనధికార వాటిపై శ్రద్ధ చూపించిన అధికారులు ప్రజల ఆరోగ్యక్షేమాల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. మద్యం సీసా పై మద్యం తాగడం ఆరోగ్యానికి హానికరం, సిగరెట్ ప్యాకెట్ పై పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం, జూదం ఆడటం చట్టరీత్య నేరం అన్న కొటేషన్లు ఇస్తారు కానీ ప్రమాదకరమైన ఆహార పదార్థాలపై ఎందుకు చర్యలు తీసుకోరు దీనివల్ల ఎటువంటి అలవాట్లు లేని చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు రోగాల భారీ పడుతున్నారు. ఈ బేకరీల విషయంలో ఎందుకు పట్టినట్లు వ్యవహరిస్తున్నారు.

### బేకరీ ఐటమ్స్ తో తస్మాత్ జాగ్రత! – రోగాలు తిని తెచ్చుకోకండి

ఒంటి నిండా కలర్ కొట్టుకుని, అద్దాల బాక్సులో అందంగా కూర్చుని, చూడగానే ఆకర్షించేలా ఉంటాయి. చటుక్కున క్యాష్ కొట్టి, లటుక్కున నోట్లో వేసుకోవాలనిపిస్తాయి.అయితే తిన్నారో తస్మాత్ జాగ్రత! రోగాలు తిని తెచ్చుకోకండి.బేకరీ ఫుడ్స్‌తో భద్రం బీకేర్‌ఫుల్.స్వీట్ షాపులో ఆరెంజ్ కలర్‌లో చేగొడిలు చూడగానే తినాలనిపిస్తున్నాయి కదూ! ఇక జాంగ్రీ కలర్‌ఫుల్లుగా మేకప్ వేసుకుని మిమ్మల్ని టెమ్ట్ చేస్తోంది కదూ. బేకరీల్లో ఏ ఫుడ్ ఐటమ్ చూసినా సరే, కలర్‌ఫుల్‌గా ఉంటాయి. కళ్లను ఇట్టే ఆకట్టుకుంటాయి. చూడగానే నోరూరిపోయి తినాలనిపిస్తుంది. వాటిని అలా కళ్లతో చూడగానే కడుపులో వేయాలనిపిస్తుంది. కానీ ఆ పదార్థాలు అన్నీ నేచురల్‌గా ఉండే కలర్ కంటే ఎక్కువగా ఉన్నాయి అని మీరు గమనించారు. ఇక జెల్లీస్ అయితే రకరకాల కలర్స్‌లో ఆకట్టుకుంటాయి. ఆ జుజుబీలు చూస్తే చాలు నోట్లో నీళ్లూరుతాయి.ఇవన్నీ చూడగానే తినాలనిపిస్తాయి కదా! వీటన్నింటిని కలర్స్‌లో ముంచి తీశారు వస్త్రాలకు రంగులు వేసినట్లు, మీరు తినే తిండికి కూడా రంగులు వేస్తున్నారు. హంగులు చేస్తున్నారు. ఆ రంగులు హంగులు పొంగులు చూసి తింటే మీకు రంగు పడడం ఖాయం. ఉరుకులుపరుగుల జీవితం, వండుకుని తినే ఓపిక తీరికా లేకుండాపోయింది. దీంతో చాలామంది బయట తినాల్సి వస్తోంది. ఇదే ఇప్పుడు శాపంగా మారింది.ఇక కేకులు తింటే కెవ్వు కేక్ కాదు చావు కేక వేయాల్సి వస్తుంది. రసగుల్లా తింటే ఆస్పత్రికి పరిగెత్తాల్సిందే! గిద్దలూరు పట్టణంలోని ఏ బేకరీలో చూసినా ఇదే సీన్. కలర్ ఎక్కువ క్వాలిటీ తక్కువ ఫుడ్సే కనిపిస్తున్నాయి. కేకులు, దిల్ పసందులు, కలర్‌ఫుల్ చాక్లెట్లు, సమోసాలు , వెజ్ నాన్ వెజ్ పఫ్‌లు, క్రీమ్ బ్రెడ్లు,చేగోడీలు%ొ%ఇలా ఏదైనా సరే కలర్ పాయిజన్ పులుముకుని కళకళలాడి పోతున్నాయి. బేకర్ ఫుడ్ తింటే..ఆస్పత్రి బెడ్ ఎక్కాల్సిందే అన్నట్లుంది పరిస్థితి. గిద్దలూరు మండలంలో సుమారు 20 కి పైగా బేకరీ షాపులు ఉన్నాయి. కొందరు అధికారులు సామాన్య ప్రజల వలె వారి దగ్గర కొనుగోలు చేసి ఫుడ్ సేఫ్టీ లేబరీటరీకి పంపారు. అక్కడ భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. ఆహార పదార్థాల్లో మోతాదుకు మించి కలర్స్ వాడుతున్నట్లు నిర్ధారణ అయింది. ఏ కలర్ అయినా ఎఫ్ ఎస్ ఎస్ ఐ గైడ్‌లైన్స్ ప్రకారం%ొ%100 పి పి యం కంటే ఎక్కువ ఉండకూడదు. కానీ చాలా చోట్లు 200 పి పి యం వరకు కలర్స్ యాడ్ చేస్తున్నారు. ఇవి కెమికల్స్ ఉండే సింథటిక్ కలర్స్. ఇవి తింటే మీ ఆరోగ్యం మటాష్ అంతే. కల్తీ రాయుళ్లు సీజన్‌ని బట్టి బేకరీ ఐటమ్స్‌ని కల్తీ చేస్తూ ఉంటారని, వాటిలో కలర్స్ యాడ్ చేస్తుంటారని ఫుడ్ సేఫ్టీ లేబరేటరీ సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్లు చెబుతున్నారు.అందుకే మీరు బయట కొనే తినుబండారాలతో తస్మాత్ జాగ్రత్త.గిద్దలూరు నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఫుడ్ సేఫ్టీ లేదా హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఎటువంటి చర్యలు వీరిపై తీసుకుంటారో లేక మనకెందుకులే అన్నట్లు గాలికి వదిలేస్తారో వేచి చూడవలసిందే?

# ఆరోగ్య,ఆనంద,అభివృద్ధి ఆంధ్రప్రదేశే కూటమి ప్రభుత్వం లక్ష్యం









## – తర్లుపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం అదనపు గదులను ప్రారంభించిన మంత్రి డోలా

అగ్నిన్యూస్,తర్లుపాడు(జులై19): ఆరోగ్యాంధ్రప్రదేశ్, ఆనంద దాయకమైన ఆంధ్రప్రదేశ్, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ నే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని,పేదరికం లేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.శనివారం మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని తర్లుపాడు మండల కేంద్రంలో 50 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి తో ప్రారంభోత్సం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడివుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాలో ఇప్పటివరకు 9 కోట్ల రూపాయలతో 18 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఈ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎవరికైనా గుండె నొప్పి వస్తే వెంటనే ఈసిజి తీసి అవసరమైతే 40 వేల రూపాయల విలువ గల ఇంజెక్షన్ ను స్టేమి కార్యక్రమం కింద సంబంధిత వ్యక్తికి వేసే సదుపాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కల్పించడం జరిగిందన్నారు. స్టేమి ఇంజక్షన్ దోర్నాల, మార్కాపురం, కంభం, గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రులలో దొరుకుతుందని ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు. ఎన్ టి ఆర్ వైద్య సేవల కింద చాలా సేవలను అందచేయడం జరుగుతుందన్నారు. తొందరలోనే 25 లక్షల రూపాయల వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించేలా గొప్ప ఇన్సురెన్స్ పాలసీ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్నట్లు మంత్రి తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేలా ఆరోగ్యాంధ్ర ప్రదేశ్, ఆనందదాయక ఆంధ్రప్రదేశ్,లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటె అందంగా ఉంటారన్నారు. మన ఇల్లు, మన వీధి, మన గ్రామం పరిశుభ్రంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రతి నెల 3 వ శనివారం స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు ఈ నెలలో ప్లాస్టిక్ కాలుష్యం అంతం అనే అంశంతో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని అందుకనుగుణంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, ప్రజలు కూడా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని,ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ 4 వేల రూపాయలకు పెంచి ఇవ్వడం జరుగుచున్నదన్నారు. అలాగే తల్లికి వందనం కార్యక్రమం క్రింద కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అంతమందికి పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే దీపం పథకం కింద అర్హులైన కుటుంబాలకు 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని,అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి 4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేదలను బంగారు కుటుంబాలు గాను, వారిని అండగా నిలిచే వారిని మార్గదర్శకులు గా గుర్తించి వారిద్దరిని అనుసంధానం చేసే కార్యక్రమం పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా జరుగుచున్నదన్నారు. శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు.శనివారం మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐసియు యూనిట్ ను కూడా మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.అనంతరం తర్లుపాడు మండలం, సీతానాగులవరం గ్రామంలో 25 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి తో కలసి శంఖుస్థాపన చేసారు.ఈ కార్యక్రమాల్లో తర్లుపాడు ఎంపిపీ భూలక్ష్మి, తర్లుపాడు మండల అధ్యక్షులు చిన్నపరెడ్డి, తర్లుపాడు గ్రామం కమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, ప్రధానకార్యదర్శి ఈర్ల పెద్ద కాశయ్య, టిడిపి మండల నాయకులు నంబుల లక్ష్మయ్య, కంచర్ల కాశయ్య, మేకల వెంకట్, పి గోపినాధ్, మేకల అచ్చిరెడ్డి, వెన్నా రాజా రామ్ రెడ్డి,తంగిరాల అనిల్, గుర్రపుశాల నరసింహ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీ లక్ష్మా నాయక్, ఎస్ సి కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, నియోజక వర్గ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి




## ప్రజలపై విద్యుత్తు భారం రద్దు చేయాలి- సిపిఎం డిమాండ్

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై19): స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నందు శనివారం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుందని అన్నారు. ఈపాటికి విద్యుత్ బిల్లులో ప్రజలు వాడిన విద్యుత్ కన్నా అదనపు చార్జీలు భారం భారీగా ప్రజల నుండి వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్లు వల్ల విద్యుత్ మీటర్లలో లో భారీగా మార్పులు రాబోతున్నాయని పీక్ అవర్ పేరుతో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్న సమయంలో అధిక బిల్లు వసూలుకు సిద్ధమవుతున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్ రాష్ట్రంలో రెండు కోట్ల మీటర్లు బిగింపుకు ఆదాని కంపెనీకి కాంట్రాక్ట్ ఇచ్చారని, సుమారుగా 25 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం పడుతుందని ఈ భారాన్ని ప్రజల నుంచి వసూలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందని, అదాని కంపెనీ లాభం కోసం ఇటువంటి చర్యలకు పూనుకోవడాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రాలలో ప్రతి ఇంటికి అదాని మీటరు బిగించాలని మోడీ ప్రభుత్వం హుకుం జారీ చేస్తే రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం గుడ్డిగా సంతకం పెట్టి స్మార్ట్ మీటర్లు బిగించడానికి అంగీకరించిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి, పగలగొట్టండని పిలుపునిచ్చి అధికారంలో వచ్చిన వెంటనే స్మార్ట్ మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వడం మోసపూరితమని అన్నారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, ప్రజలపై విద్యుత్ బారాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణలకు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య, మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్యపట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, ఏడుకొండలు జి రాజశేఖర్ రెడ్డి, పైపాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరి ఎరిక్షన్ బాబుకు ధన్యవాదాలు తెలిపిన సొసైటీ సభ్యులు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై19): ఇటీవల విడుదలైన సొసైటీ కొత్త పాలక వర్గాల లో మాపై నమ్మకంతో చట్లమిట్ట ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతి సంఘల (సొసైటీ ) సభ్యులుగా గోడపు సత్యనారాయణ రెడ్డి, ఉప్పలపాటి చిన్న శేషయ్య లని నియమించిన యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబును వారి నివాసంలో కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల టిడిపి అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహాం, మండల నాయకులు దుగ్గెంపూడి మల్లారెడ్డి, దుగ్గెంపూడి చిన్న కొండారెడ్డి, ఆకుమాళ్ల శ్రీనివాసరెడ్డి, గోసు నాగరాజు, కొండ గురవయ్య, పాలంకయ్య, ఉప్పలపాటి ఆనంద్ కుమార్, బి దానం, ఉప్పలపాటి పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కటికె యోగానంద మాతృమూర్తి ని పరామర్శించిన అశోక్ రెడ్డి



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై19): పట్టణంలోని డి జి ఆర్ హాస్పిటల్ లో రాచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కటికే యోగనంద్ మాతృమూర్తి ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతుండగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు.వారితో పాటు పలువురు టీడీపీ నాయకులు పరామర్శించారు.

## స్వర్ణాంధ్ర -- స్వచ్ఛంద కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ



### పాల్గొన్న ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డి

అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై19):గిద్దలూరు మున్సిపాలిటీలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డి , అసిస్టెంట్ ఇంజనీర్ ఫోర్సియా, మున్సిపల్ సిబ్బంది , మెప్మా సిబ్బందిచే ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం అనే ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పట్టణంలోని వ్యాపారస్తులు దుకాణదారులందరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని సూచించారు.



## చదువుతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు దృష్టిసారించాలి



### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై19): వసతి గృహాలలోని విద్యార్థులకు చదువుతోపాటు వారి ఆరోగ్యం పైనా అధికారులు దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. శనివారం మార్కాపురంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించారు.వసతి గృహంలోని సదుపాయాలను,వంటగదిని పరిశీలించారు.రాత్రి భోజనం కోసం వండుతున్న అన్నం రుచి చూశారు. విద్యార్థినులతో ఏకాంతంగా మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు రూపంలో రాసి కంప్లైంట్ బాక్స్ లో వేయాలని వారికి చెప్పారు. ఈ దిశగా ఒక ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.వ్యక్తిగత శుభ్రత, సరైన ఆహారపు అలవాట్లను చిన్ననాటి నుంచే అలవాటు చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు.రక్తహీనత, ఇతర వైద్య పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన రిజిస్టర్ పక్కాగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా నివారణ అధికారి మధుసూదన్ రావు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త హేమంత్, తహసిల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు ఉన్నారు.

## బీసీ బాలికలకు హాస్టల్ వసతి కల్పించాలి



### బిజెపి నేత కృష్ణారావు

అగ్ని న్యూస్,మార్కాపురం(జూలై 19) : పట్టణం లోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి,భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివికృష్ణారావు కలిసి వినతిపత్రం అందజేశారు. బీసీ బాలికలకు హాస్టల్ వసతి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దయచేసి బాలికలకు హాస్టల్ వసతిని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సతీష్, రమేష్,మునెయ్య, రాజు తదితరులు ఉన్నారు.



# నమ్మక ద్రోహానికి నిర్వచనం చంద్రబాబు

**మొదటి పేజి తరువాయి ...**

ఎవరికి వస్తున్నాయో ఎవరికీ అర్థం కాని విషయం అన్నారు. ఉచితంగా సిలిండర్ పంపిణీ చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ముందస్తుగా ప్రతి మహిళ సిలిండర్లకునగదును అందజేయాలని తర్వాత నగదు వారి అకౌంట్లో అందజేస్తామని మాట మార్చారు అన్నారు. కానీ రాష్ట్రంలో ఏ ఒక్క మహిళకు ఉచితంగా సిలిండర్లు అందడం లేదన్నారు. ఉచితంగా సిలిండర్లు అందడం లేదనే విషయం అధికార పార్టీతో పాటు ప్రతి ఒక్క మహిళకు తెలిసిన విషయమేనని ఈసందర్భంగా వారు తెలియజేశారు. రైతులకు ఏట 20,000 మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని అధికారం చేపట్టి సంవత్సరము గడిచిన ఏ ఒక్కరికైనా రైతు అందజేశారా అంటూ వారు ప్రశ్నించారు.అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా జగనన్న ఏర్పాటు చేసిన అమ్మ ఒడి ని ఆసరా చేసుకుని 15000 ఇస్తామన్న ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం 13000 మాత్రమే అందజేస్తున్నారని ఇది ఏమి పద్ధతి అంటూ ప్రశ్నించారు. ఎన్నికలలో గృహాలలో ఎంతమంది విద్యార్థులు ఉంటే వారికి పదిహేను వేలు ఇస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం 2000 తగ్గించి మరి అందజేస్తున్నారని ఇది ఇచ్చిన హామీల నిర్లక్ష్యం కాదా అంటూ వారు అన్నారు.. ముఖ్యంగా జగనన్న అమలు చేసిన అమ్మఒడి కార్యక్రమాన్ని జాకీలు పట్టి లేపినట్లు ఈ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టింది ప్రస్తుత విద్యా శాఖ మంత్రి లోకేష్ అంటూ ప్రకటనలు చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చెప్పిన ఈ మాటలను విని రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేస్తామని అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం  గత ప్రభుత్వంలో అందజేసిన 85 లక్షల మందికి పెన్షన్ల లో లక్షలాది మంది అర్హులను తొలగించి తామేదో న్యాయబద్ధంగా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు ప్రజలను మోసగిస్తున్న విషయం కేవలం సంవత్సర కాలంలోని రాష్ట్ర ప్రజలకు అవగతం అయింది అన్నారు. నాయకుడనే వారు ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా నిలవాలని కానీ ప్రశ్నిస్తాను అంటూ పార్టీని ఏర్పాటు చేసి ఇతర పార్టీలకు మద్దతు తెలియజేస్తూ మరో 20 ఏళ్ల పాటు అదే పార్టీకి తాను తన కార్యకర్తలు మద్దతు తెలియజేయాలని కోరుతున్న ఏకైక వ్యక్తి జనసేనపార్టీ అధ్యక్షులు అంటూ వారు విమర్శించారు. 1983లో దివంగత ముఖ్యమంత్రి ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్నుపోటు గురైన ఎన్టీఆర్ పార్టీని ఏర్పాటు చేసి అధికారం చేపట్టి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. తదనంతరం సంక్షేమ పథకాల సృష్టికర్తగా దివంగత వైయస్సార్ చరిత్రలో నిలిచినట్లు వారు పేర్కొన్నారు. వారి తరువాత గ్రామ స్వరాజ్యమే ఆలంబనగా ప్రజల వద్దకే పాలన అన్న రీతిలో అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శవంతంగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వారు తెలిపారు. ఆయన చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శవంతంగా నిలిచిందంటే అది కేవలం జగనన్న ముందు చూపే అంటూ వారు తెలిపారు.గ్రామ స్వరాజ్యం పేరిట సచివాలయాల ఏర్పాటు ఎక్కడికక్కడ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి వాలంటీర్ల నిర్మాణం ఆయన చేపట్టిన ప్రతిసంక్షేమపథకం భవిష్యత్తు తరాలకు ఆదర్శవంతంగా నిలిచిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రైతాంగం కోసం ఆర్బికేలు, వారు ఇటువంటి బట్టలు వేసుకోవాలో తెలియజేయడానికి మట్టి నమో నా కేంద్రాలు ఏర్పాటు చేసి జగనన్న చరిత్రలో నిలిచినట్లు వారు పేర్కొన్నారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి మాత్రం అడ్డ గోలు హామీలతో అధికారం చేపట్టిన అనంతరమే మరో మారు తన నిజ స్వరూపాన్ని రాష్ట్ర ప్రజలకు చూపించారన్నారు. హామీలు ఇవ్వటమే తన వంతు అమలు చేయడం మాత్రం తన వంతు కాదని తన జీవితంలో ఏనాడు ఒంటరిగా పోటీ చేయనని, చేసిన గెలవనన్న విషయం తనకు మాత్రమే తెలుసని వారు తెలిపారు. అందుకే కూటమి ప్రభుత్వం పేరిట ఒకవైపు జనసేన మరోవైపు భాజపా లతో కుమ్మకై అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టినట్లు వారు వివరించారు. 200 పై చిలుక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీనైనా సక్రమంగా అమలు చేశారా అంటూ వారు ప్రశ్నించారు. అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే కూటమి ప్రభుత్వ పనితీరు రాష్ట్ర ప్రజలకు అవగాహతమైందన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని తాము ఎందుకు మద్దతు తెలియజేశామ అంటూ ఆరు కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం ఆలోచిస్తున్నారన్నారు. ఒకవైపు రాష్ట్రంలో ¬ ండ్ బుక్కు పాలన పేరిట కూటమి ప్రభుత్వం సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు హత్యలు చేపడుతూ రాష్ట్రాన్ని రావణ కష్టంగా మార్చినట్లు వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో ఎన్ని అరాచకాలు జరిగాయో రాష్ట్ర ప్రజలంతా గమనిస్తూనే ఉన్నట్లు వారు అన్నారు. అప్పట్లో జనసేన పార్టీ అధ్యక్షులు ఎవరైనా అరాచకాలు పాల్పడితే తాను ప్రశ్నిస్తూనే ఉంటానని తెలిపి, మరి ఎందుకు ప్రశ్నించడంలో వెనుకడుగు వేస్తున్నారు ఏ ఒక్కరికి అర్థం కావడం లేదంటూ వారు అన్నారు. ఆయనను నమ్ముకుని జనసేన పార్టీ కార్యకర్తలు తమకు భవిష్యత్తు ఉంటుందని ఆలోచిస్తుంటే ఆయన మాత్రం మరో 20ఏళ్లపాటు చంద్రబాబు హయాంలో నడుస్తానంటూ ప్రకటనలు చేయటం ఇది ఎటువంటి రాజకీయం ఏ ఒక్కరికి అర్థం కాని విషయం అన్నారు. మరోవైపు చూస్తే రాష్ట్రంలో ఎక్కడ కూడా కూటమి ప్రభుత్వంలో జనసేన, భాజపా కార్యకర్తలను కలుపుకొని రాజకీయం చేసే పరిస్థితి కనపడటం లేదని కూటమి అంటే ముగ్గురు కలిసి ఉండాలని కానీ ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎక్కడ కనబడడం లేదన్నారు.బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అంటే పచ్చి అవకాశవాది అని వారు అన్నారు. గతంలో కాంగ్రెస్ అనంతరం పిల్లనిచ్చిన మామ పై నిలబడతానంటూ మాటలు తదనంతరం తెదేపాలో చేరిక అనంతరం వెన్నుపోటు పొడిచి మరి పార్టీని చేజిక్కించుకొనడం  ఆ తర్వాత ఇతర పార్టీలతో కుమ్మక్కు కావడం అధికారం కోసం ఒక పార్టీ కాదు ప్రతి ఒక్కరితో జి హుజూర్ అనడం చివరకు జనసేన తో భాజపా లతో కలవడం ఇది ఆయన చరిత్ర అంటూ వారు తెలిపారు. ఇటువంటి వారిని రాష్ట్ర ప్రజలు భవిష్యత్తులో మరుగురని భవిష్యత్తులో వారికి తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్,రాష్ట్ర నాయకులు కారుమూరి నాగేశ్వరరావు, దర్శి శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్  వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు  బత్తుల బ్రహ్మానందరెడ్డి ,జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల లతో పాటు పలువురు పాల్గొన్నారు. పట్టణంలోని స్థానిక వినుకొండ రోడ్డులో మండల కన్వీనర్ ఏకల ముసలారెడ్డి  ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్థానిక నాయకులు ఐదు మండలాలకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)